# నవ తరంగాలు

నిజం కోసం నిరంతర యుద్ధం

దిన పత్రిక

WWW.NAVATARANGALU.COM

గురువారం 9 -09-2021 ఎడిటర్ : బండి మొగిలి సంపుటి: 1 సంచిక : 4 పేజీలు : 8 వెల : 5


# బీసీ బంద్ ఇవ్వకపోతే తిరగుబాటు తప్పదు..!



**జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక...!**

**నవ తరంగాలు, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రములోని అన్ని నియోజకవర్గాల్లో బీసీ బంద్ కార్యక్రమం చేపట్టి ప్రతి కుటుంబానికి పది లక్షల రూపాయలను ఇవ్వాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తెలంగాణ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. బుదవారం నాడు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర బీసీల సమర శంఖారావం కార్యక్రమంలో ఆర్,కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలోనే మెజారిటీ గా ఉన్న బీసీ కులాలకు రాజకీయ అధికారం అందకుండా అగ్రవర్ణ పార్టీలు ఇన్ని ఏళ్లుగా కుట్రలు చేస్తున్నారని ఇకనుండి మీ కుట్రలు సాగవని అన్నారు బీసీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వాలను ఎక్క డికక్కడ నిలదీయాల్సిన పరి zస్థితులు వస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయలను బీసీ బంద్ పథకం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బీసీ లందరు ఓట్లను అధికార పార్టీకి వేయద్దని పిలుపునిచ్చారు. అంతే కాకుండా తెలంగాణ విద్యార్థిని విద్యార్థులకు పీజరి యంబర్స్ మెంట్ కింద ఇప్పటి వరకు 4వేల కోట్ల రూపా యల మేర పెండింగులో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి బీసీ విద్యార్థులను ఆదుకోవాలని కోరారు తెలంగాణ లోని విద్యార్థులు కొట్లాడి తెచుకొన్న రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన వాపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కొడుకు మంత్రి కేటీఆర్ పోటీ పడి లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడమే పనిగా పెట్టుకొని తెలంగాణ యువతను మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఎంబీసీ కార్పొ రేషన్ కు బడ్జెట్ లో ఒక వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఒక రూపా యి కూడా విడుదల చేయ లేదని మండిపడ్డారు డిగ్రీలు, పీజీలు, చదివిన విద్యార్థులు

వివరాలు2లో



## తీన్మార్ మల్లన్న ఇంటికి వెళ్ళిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం తీన్మార్ మల్లన్నను అక్రమంగా అక్రమ కేసులతో అరెస్ట్ చేసి, జైల్లో పెట్టడం ప్రజాస్వామిక మని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.హైదరాబాదులోని తీన్మార్ మల్లన్న కుటుంబాన్ని పరామర్శించారు.పోలీసులు మల్లన్నను అరెస్టు చేసిన తీరుపై కుటుంబసభ్యులతో వివరించారు.మల్లన్న తల్లి తన కొడుకు అరెస్టుపై కన్నీటి పర్యంతమైంది.కూర్చోలేని, నడవలేక అచేతనలో పడి ఉన్న మల్లన్న కూతురు ఆరోగ్య స్థితి చూసి భావోద్వేగానికి గురయ్యారు.ఇంట్లో ఇన్ని బాధలున్నా సమాజం కోసం మల్లన్న చేస్తున్న పోరాటంపై మీడియాతో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేసీఆర్ చేస్తున్న నిర్వాకాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని మండిపడ్డారు.



## కల్వకుంట్ల కుటుంబమే పెద్ద సమస్య

**పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి**

**నవ తరంగాలు, హైదరాబాద్:**

సీఎం కేసీఆర్ కు టుంబంపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజమె త్తారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణో కల్వకుంట్ల కుటుంబమే పెద్ద సమస్య అని దుయ్యబట్టారు.సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయినట్లు క న బ డు తు న్నా ్ర ర ని ఎద్దేవాచేశారు.

## భాష విషయంలో కేసీఆర్ నా గురువు

**బండి సంజయ్**

నవ తరంగాలు, హైదరాబాద్: కేసీఆర్ కెప్టెన్ అయితే ఒవైసీ వైస్ కెప్టెన్.... కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్స్ ట్రా ప్లేయర్స్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. బుధవారం ప్రజా సంగ్రామ యాత్రలో ప్రభుత్వంలో కొందరు గ్లామర్ కాపాడుకోవడానికి డ్రగ్స్ వాడుతున్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు.భాష విషయంలో నా గురువు కేసీఆరే అన్నారు.



## కౌషిక్ రెడ్డికి షాక్....

**నవ తరంగాలు, హైదరాబాద్:**

హుజురాబాద్ టికెట్ ఆశించి టీఆర్ఎస్ పార్టీలో చేరిన కౌషిక్ రెడ్డికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎమ్మెల్సీ పదవిని ఆఫర్ చేశారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.కౌషిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవికి సిఫార్సు చేస్తూ గవర్నర్‌కు ఫైల్ కూడా పంపించారు. అయితే గవర్నర్ తమిళి సై ఆ ఫైల్‌ను హోల్డ్‌లో పెట్టారు.తాజాగా ఆ ఫైల్ గురించి గవర్నర్ తమిళి సై మౌనం వీడారు.



రాజ్‌భవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడిన గవర్నర్....కౌషిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవికి సిఫార్సు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సామాజిక సేవకులకు,ఇతర రంగాల్లో విశేష కృషి చేసిన వారినే ఎమ్మెల్సీకి నామినేట్ చేయడం సరైనదని గవర్నర్ అభిప్రాయపడ్డారు.

## ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం

**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ వైఎస్సార్ కల అని ఆమె తెలిపారు. మంద కృష్ణ పోరాటానికి వైఎస్సార్‌టీపీ పూర్తి మద్దతు ఇస్తుందని వెల్లడించారు. ఇప్పటివరకే ఎస్సీ వర్గీకరణ జరిగి ఉండాలని.. కానీ పాలకుల నిర్లక్ష్యంతో అది జరగలేదని షర్మిల పేర్కొన్నారు.





## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ది బహుజన వాదామా...! లేక విభజన వాదమా..?

**పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు ,తెలంగాణ మాలమహానాడు**

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా లో జరిగిన మాలమహానాడు సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ న్యాయమైన వాటా అంటూ మాట్లాడిన ప్రవీణ్ సార్ మాటలు బీఎస్పీ కి విరుద్దమైనపుడు తాను బహుజన వాదం వైపా...? లేక విభజన వాదమా వైపా...! తేల్చి చెప్పాలని కోరారు.ప్రవీణ్ సార్ మాటలు కులాల మధ్య అనైక్యత కు దారి తిసేపరిస్థులు ఉన్నాయని ఆయన అన్నారు. వైఎస్ షర్మిల రాజ్యాంగం చదివితే మంచిదనీ దేశంలో ఉన్న దళితు లను విడగొట్టి దళితులకు రాజకీయ అధికారం

వివరాలు2లో

**అభివృద్ధిలో భాగస్వామిగా...**






**కష్టం చేసి కూడబెట్టుకొన్నా డబ్బులు ఇవ్వమన్నా పాపానికి ఒక నిండు ప్రాణం అగ్నికి ఆహుతి ఐయ్యింది రాజు మృతితో కుటుంబం రోడ్డున పడితే...! కమిషన్ కోసం కక్కుర్తి పడ్డ జంట జైలు పాలు ఐయ్యింది..!ఈపాపం ఎవ్వరిది. ? మృతుని కుటుంభ పరిస్థితి ఏమిటి. ? ఈ ఘాతుకానికి ఎవరు బాధ్యత వహించాలి. ? కమిషన్ ఏజెంట్ వహిస్తారా...! లేక చిట్ పండ్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా...? అచలా చిట్ ఫండ్ లో చిట్టి వేసిన పాపానికి పెట్రోల్ దాడికి గురి అయిన రాజు హన్మకొండ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు రాజు మరణం తో ఆయన కుటుంబం రోడ్డున పడింది ఎలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయి కొన్ని సంఘటనలు రికార్డు అవుతున్న మరెన్నో సంఘటన లు రికార్డు కాకుండానే కనుమారుగౌతున్నాయి .**

Nava Tharangalu - Nalgonda edition - 2026-09-09 - Old

Downloaded 2026-09-09 12:49 IST

నవ తరంగాలు
నిజం కోసం నిరంతర యుద్ధం
WWW.NAVATARANGALU.COM
దిన పత్రిక



# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వండి



**మహబూబాబాద్:** జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వండి మంత్రి కలెక్టర్ కు వినతి నవ తెలంగాణ మహబూబాబాద్ తెలంగాణ ఉద్యమకాలంలోవీరోచితంగా సాహసోపేతంగా వార్తా కథనాలు రాసి రాష్ట్ర ఆవిర్భావానికి తమ వంతు పాత్ర పోషించిన పాత్రికేయులకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని మహబూ బాబాద్ జిల్లా పాత్రికేయులు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మంత్రి సత్యవతి రాథోడ్ ను జిల్లా కలెక్టర్ కే శశాంక ను విజ్ఞప్తి చేశారు బుధవారం మహబూబాబాద్లో ఆర్అండ్బి అతిథి గృహంలో పాత్రికేయులు మంత్రి కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు పేదలు అయినా పాత్రికేయులను తెలంగాణ ప్రభుత్వం విస్మ రించిందని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ముఖ్య మంత్రి కేసీఆర్ పేద ప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ పాత్రికే యులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు



# సమీక్ష సమావేశం

**హనుమకొండ కలెక్టరేట్ :** ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి, నిమజ్జనం ఉత్సవాలను నిర్వహించుకోవడానికి సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని హనుమకొండ, వరంగల్ కలక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, గోపి సంయుక్తంగా పేర్కొన్నారు.బుధవారం నాడు ఉదయం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులు, శాంతి కమిటీలతో కలెక్టర్లు, రాజీవ్ గాంధీ హనుమంతు, గోపీ, కమీషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషీ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ కలక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. భక్తులు అందరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీల సభ్యులు అందరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలని అన్నారు. గణేష్ మండపాలలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపానికి ఒక ఇన్చార్జిని నియమించాలని సూచించారు. ఈ సారి గణేష్ నిమజ్జనం కొరకు 13 పాయింట్లను ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు . ప్రతి నిమజ్జన స్థలాలలో లైటింగ్, బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు .జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు అన్ని చెరువులు, కుంటలు నీటితో నిండాయని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జన పాయింట్ లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు . అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా అగ్నిమాపక అధికారిని ఆదేశించారు.వివిధ శాఖల మధ్య సమన్వ యం కోసం ముం దస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకుల పూర్తి వివరాలు అందించాలని కోరారు. ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడు తుందని తెలిపారు వర్షాలు కురుస్తుండడంతో మండపాల వద్ద చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకో వాలన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబలాకు అండ

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబలాకు. అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియెజకవర్గనికి చెందిన 54 మందికి ఆనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి సియం సహాయ నిధి నుండి 31 లక్షల 71 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. చెక్కుతో పాటు ఒక మొక్క ను లబ్దిదారులకు అంద చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్షలాది రూపాయలు మంజూరు చేసి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. వినాయక చవితి పురస్కరించుకుని మట్టి విగ్రహాలను పూజించాలని ఆయన రారు . రసాయనల ద్వారా తయారు చేసిన విగ్రహాల వలన త్రాగునీరు కలుషితమవుతదని, అనారోగ్యం సమస్యలు ఎదురవుతాయని, కలుషిత నీరు త్రాగడం వలన మూగ జీవులు మరణిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ వాసుచంద్ర, సంబంధిత కార్పొరేటర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ది బహుజన వాదామా...! లేక విభజన వాదమా..?

మొదటిపేజీ తరువాయి

దక్కకుండా చేసే కుట్రలోభాగంగానే షర్మిల అడుగులు పడుతున్నాయని పిల్లి సుధాకర్ హితవు పలికారు. రాజకీయ పబ్బం కోసం దళితులను ఎవరు విడగొట్టాలని చూసినా సహించబోమని అన్నారు.యస్ సి వర్గీకరణ సాద్యం కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాజ్యాధికారం దిశగా మాల మాదిగలు ఉపకులాలు ఐక్యమైన ప్రతి సందర్భంలో వర్గీకరణ వాదం ముందుకు తీసుకువచ్చి దళితుల మద్య వైషమ్యాలు సృష్టించే ప్రయత్నం ప్రతి సారి ఏదో ఒక రాజకీయ పార్టీ చేస్తుందని అన్నారు.ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న యంఆర్పియస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారిని పరమార్శించిన బిఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారు తన ట్విట్టర్ ద్వారా న్యాయమైన వాటా కోసం గత 25ఏళ్ళుగా కొట్లాడుతున్న కృష్ణ మాదిగ గారు అని చెప్పడం వ్యక్తిగత అభిప్రాయమా...? లేక బీఎస్పీ పార్టీ వాదమో...? చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బిఎస్పి పార్టీ దళితుల విభజన విషయంలో పార్టీ స్పష్టమైన వైఖరి గతంలోనే తెలిపిందని కొత్తగా ఇదేమిటని సుధాకర్ ప్రశ్నించారు .అసలు ప్రవీణ్ సార్ బహుజన వాదమా..! లేక విభజన వాదమా తేల్చి చెప్పాలని కోరారు.యస్ సి వర్గీకరణ కు మేము కట్టుబడి ఉన్నామని చెప్పిన వై ఎస్ ఆర్ పి తెలంగాణ అధినేత్రి వైఎస్ షర్మిల గారు రాజ్యాంగం చదవాలని హితవు పలికారు.రాజ్యాంగంలో లేని డిమాండ్ ను ఎందుకు ముందుకు తీసుకువచ్చి దళితుల ఐక్యత కు భంగం కలిగిస్తున్నారని ప్రశ్నించారు... ?దళితుల ఐక్యత కు భంగం కలిగించే విధంగా ఏ పార్టీ పూనుకున్న ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈసమావేశంలో రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్,నేతలు పప్పుల వెంకన్న, కందుకూరి వెంకటాద్రి,అశోద యాకుబ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ఇవ్వకపోతే తిరగుబాటు తప్పదు..!

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాలు లేక బార్యాబిడ్డలని పోషించుకునే సామర్ధ్యం కల్పించని ప్రభుత్వం ఎలుబడిలో మనం ఉన్నామని ఇదే పరిస్థితి కొన సాగితే తప్పకుండా ప్రభుత్వాన్ని మార్చుకోవాల్సి వస్తుందని కృష్ణయ్య హెచ్చరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ లో పిల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నా సుమారు 10 వేల మంది నోట్లో మట్టి కొట్టిన కేసీఆర్ ప్రభుత్వం వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘము నేతలు గుజ్జ శ్రీ కృష్ణ,ఓర్సు సాంబారావు, కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు, మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ ఎడ్ల లక్ష్మినారాయణ, కొల జనార్ధన్ బీసీ రక్షణ దళం రాష్ట్ర చైర్మన్ ఉదయ కుమార్, సూచిత్, పడగోటి యాదగిరి, పల్లపు కుమార్, బొల్లా రమేష్, పిల్లి రమేష్, పషికంటి శ్రవణ్ కుమార్, శంకర్ సింగ్ ఠాగూర్ తో పాటు పలువురు నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కేరళ లో రెవెన్యూ శాఖ డిజిటల్ సేవలు

**నవ తరంగాలు,కేరళ:** ఆన్లైన్ ద్వారా భూ పన్ను చెల్లింపులు,ప్రతి సంవత్సరం పన్ను వివరాల గురించి ప్రజలకు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేసే నూతన డిజిటల్ రెవెన్యూ వ్యవస్థను కేరళ రాష్ట్ర ప్రభుత్వం నేడు లాంఛనంగా ప్రారంభించబోతుంది.ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వస్తే పన్ను రశీదులను కూడా ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోనే వేసులుబాటును ప్రజలకు కల్పించింది.గతంలో భూ పన్నులు చెల్లించాలంటే గ్రామపంచాయతీ ఆఫీసు ల వద్ద క్యూ ఉండేది,ఇక ఈ నూతన డిజిటల్ రెవెన్యూ వ్యవస్థతో వీటన్నింటికి చెక్ పడినట్లే అని చెప్పొచ్చు.పూర్తి పారదర్శకతతో నూతన డిజిటల్ రెవెన్యూ వ్యవస్థతో భూ పన్నులు చెల్లింపులు చేయటానికి మొబైల్ యాప్ కు రూపకల్పన చేసింది.రెవెన్యూ శాఖ తీసుకొచ్చిన 7 రకాల ఆన్లైన్ సేవల్లో ఈ వోచర్ ఒకటి అని ప్రభుత్వం ప్రకటించింది



Downloaded 2026-09-09 12:49 IST

## కేజీబీవీ సిబ్బందికి పీఆర్సీ అమలు చేయాలి

**దంతాలపల్లి :** కేజీబీవీ గురుకుల బోధన బోధనేతరలో పనిచేస్తున్న సిబ్బందికి తక్షణమే 2020లో కేటాయించిన 30 శాతం పిఆర్సి శాతం, ఫిట్మెంట్ ను తక్షణమే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొండ యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో డిమాండ్ తో కూడిన వాల్ పోస్టర్ లతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఆరోగ్య బీమా కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు .

## అవగాహన సదస్సు

**మరిపెడ :** దళిత బంధు దళిత ' సాధికారిత' అంశంపై మండల అవగాహన సదస్సు అబ్బాయి పాలెం గ్రామంలో 9న గురు వారం నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి న్నా లచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత బంధు పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధి ప్రధాన వక్త గా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కె లా బ్ బాబు, పాల్గొంటారని తెలిపారు.



# అభివృద్ధిలో భాగస్వామిగా...

### మంత్రి సత్యవతి రాథోడ్

**నవ తరంగాలు కురవి:** రాష్ట్ర అభివృద్ధిలో భాగ స్వామిగా కావడం అదృష్టంగా భావిస్తున్నా నని గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు బుధవారంరాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ ఆశీర్వాదంతో ఆయన కేబినెట్ లో గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రిగా రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగి డుతున్న సంద ర్భంగా సత్యవతి రాథోడ్ మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం దర్శించుకున్నారు, ఆలయ ఈవో సత్యనారాయణ, ప్రధాన అర్చకులు పారుపల్లి రామన్న పూర్ణకుంభంతో సన్నాయి వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, వేద పండితులు మంత్రిని ఆశీర్వదించారు అనంతరం ఆమె మాట్లాడుతూ . నిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటిఆర్ గారికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రా ర్ధి ం చా రు . మ ం త్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ...రాష్ట్ర మంత్రి వర్గంలో చేరి రెండేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసిఆర్ ముందు చూపుతో మహబూ బాబాద్ జిల్లా ఏర్పాటు అయ్యింది. దీనిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తు న్నాం. ప్రభుత్వ శాఖలన్నీ ఒకేచోట ఉండి ప్రజలకు పాలనా సౌకర్యం కల్పించేందుకు నిర్మించిన జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభించు కుంటాం. అన్నారు ముఖ్యమంత్రి కేసిఆర్ జిల్లాకు మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, రీజినల్ సబ్ సెంటర్, టి. డయాగ్నస్టిక్ సెంటర్, ఆక్సిజన్ ప్లాంట్ ఇవ్వడం ద్వారా జిల్లాలో సూపర్ స్పెషాలిటీ వైద్యం పేదలకు అందనుంది. మానుకోట ఏరియా హాస్పిటల్ ను టీచింగ్ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేసు కున్నాం.టి. డయాగ్నస్టిక్ కేంద్రంలో 57 రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నాం. జిల్లా మీదుగా నాలుగు జాతీయ రహదారులు వెళ్తుం డడంతో...జిల్లా ప్రజలకు రవాణా సదుపాయం బాగా పెర గనుంది. తద్వారా జిల్లా మరింత అభివృద్ధి చెందనుంది..త్వరలో జిల్లా రూపురేఖలు సమూలంగా మారనున్నాయి. ఈ అభివృద్ధిలో నేను భాగస్వామ్యం కావడం, మంత్రిగా ఉన్నప్పుడు ఇన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరగడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను.



# విద్య ద్వారానే సమాజ వికాసం

### లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ జోన్ చైర్మన్ శారద

**తొర్రూరు ;** ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి ఆధ్వర్యంలో బుధవారం దివంగత తెలుగు పండిట్ కొల్లావర్జుల సోమయ్య శర్మ స్మారకార్థం ఆయన కోడలు సేవా తరుణి కోశాధికారి ఆమంచి రాధిక వితరణతో మండలంలోని మాటేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, పలకలు, మార్కులు అందజేశారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ వి.శారద ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం వికాసం సాధ్యమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, క్రమశిక్షణతో చదివి మంచి స్థాయికి ఎదిగి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సేవా తరుణి అధ్యక్ష, కార్యదర్శులు రేగూరి శ్రీదేవి, వజినేపల్లి దీప, కోశాధికారి ఆమంచి రాధిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మచ్చ శ్రీనివాస్, కొల్లూరు మాధవి, రేగూరి తేజస్వి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా లకావత్ శ్రీను

**నవ తరంగాలు , నర్సింహులపేట :** మండలంలోని రూపుల తండ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కమిటీ ఎంపిక కోసం మండల ఇన్చార్జి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా భిల్యా తండాకు చెందిన లకావత్ శ్రీను గ్రామ తెరాస పార్టీ యూత్ అధ్యక్షులు గా గూగుల్ త్ శ్రీను నాయక్ ను ఎంపిక చేశారు ఈ సందర్భంగా లకావత్ శ్రీను మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామ కమిటీ నిర్మాణం పార్టీ కి పెద్ద పునాది లాంటి దని గ్రామస్థాయి కార్య కర్తలే పార్టీ పెద్ద అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవేం దర్ తెరాస నాయకులు యాదగి రిరెడ్డి చెన్నా రెడ్డి వైస్ ఎంపీపీ దేవేందర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ రమేష్ శంకర్ తండావాసులు పాల్గొన్నారు

# ఏజన్సీలో మద్యం అమ్మకాలొద్దు



**నవ తరంగాలు ,బయ్యారం:** పీసా చట్టం 1998, సెక్షన్ 242 (ఐ) ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ప్రభు త్వం ఏర్పాటు చేసే మద్యం షాపులు చట్ట విరుద్ధమై నవని, ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని సేవలాల్ సేన జిల్లా నాయ కులు రవి నాయక్ ప్రభు త్వన్నీ డిమాండ్ చే శారు. బుధ వారం మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రా మ ం లో ని ప లు తండాలలో, ఆదివాసీ గుడా లలో తిరిగి మద్యం షాపులలో అమ్మే సరుకు ఎంమ్మార్పి ధరల కంటే ఎక్కువగా అమ్ముతు న్నారని, వైన్స్ షాపు లలో అమ్మే సరుకంత గోడంలో ఎక్కువ రేట్లలో అమ్ముతున్నారని దీని వల్ల ప్రజలు తీవ్రంగా మో స పో తు న్నా ర ని పీసా చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్ప సారా, బెల్లం సారాను నిషేధించి మరో వైపు చాలా ఖరీదైన మద్యాన్ని గూడల్లో ఇంటింటికీ మద్యం బెల్టుషాపులు ప్రోత్సహిస్తూ, గిరిజనుల జీవితాలను, కుటుంబాలకు చిన్నా భిన్నం చేస్తుందని దీని వల్ల 13 సంవత్సరాల లోపు పిల్లలు కూడా మద్యానికి అలవాటు పడి బానిసలవుతున్నారని ఆరోపించారు. మద్యం దుకాణాల గురించి ఆలోచించాల్సి ఉటుందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సేవాలాల్ సేన, పెసా చట్టం తరుపున కోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడా వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను దగా చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వం

### కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి కుర్ర మహేష్ విమర్శ

కురవి : కేసీఆర్దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని అమలు కాని హామీలతో దళితులను దగా చేశారుఅని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర మహేష్ విమర్శించారుబుధవారం కెవిపిఎస్ కురవి మండల సదస్సు తగరం తిరుపతి అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ కార్యక్రమానికి కుర్ర మహేష్ముఖ్యఅతిథిగాపాల్గొని ప్రసంగిస్తూ దశాబ్దాలుగా సాగుచేసు కుంటున్న దళితుల భూ ములను ప్రభుత్వం లాక్కుని ప్రభుత్వ అవసరాల అంటుందని అన్నారు. పేదలు 80 గజాల ఇళ్లలో నిర్మించుకున్న ఇళ్లనునిర్బంధంగా నిర్దాక్షి ణ్యంగా కూల్చి వేస్తున్నారని విమర్శించారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కెసిఆర్ కు చిత్తశుద్ధి లేదన్నారు ఉప ఎన్నికల ఓట్ల కోసమే పథకాలు రూపొందించి మభ్యపెట్టి మాయ మాటలు విసురుతున్నడు అన్నారు. దళిత బంధు పది లక్షల రూపాయల పథకం పండగల పేరుతో ఆపొద్దు అని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా దళిత బందును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఊరుకో కోడి ఇంటికో ఈకల ఉందని ఎద్దేవా చేశారుదళితులపై దాడులు హత్యలు అత్యా చారాలు హక్కుల ఉల్లంఘన నిరంతరం జరుగు తున్నా 7సం'లుగా నోరు మెదపలే అ న్నా రు . మ తో న్మా ద ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ దాడులు దోపిడి పెరుగు తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులమ్మి అభివృద్ధి చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించడం దుర్మార్గమన్నారు.

Nava Tharangalu - Nalgonda edition - 2026-09-09 - Old
Downloaded 2026-09-09 12:49 IST

# ఆస్థులన్నీ తీసుకొని అయ్యాను రోడ్డున డేసిన పుత్రుడు..!

**వేలకోట్ల డబ్బు,ఉన్నా ఆస్తులన్ని ఇచ్చినా....!**

**మానవత్వాన్ని మరిచిన కన్నా కొడుకు...!**

**ఎనభై పదుల వయస్సులో కోర్ట్ మెట్లెక్కిన విజయ పత్ సింఘానియా...!**



**బండిమొగిలి**
ఎడిటర్,
నవతరంగాలు

*రేమండ్ కంపెనీ వ్యవస్థాపకుడు విజయ పత్ సింఘానియా చరిత్ర ప్రతి తల్లి తండ్రులకు ఒక గుణపాఠం కావాలి...*

*మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబం ధాలే' అని కార్ల్ మార్క్స్ ఏనాడో చెప్పాడు. అది నిజమేనని నేటి సమాజం నిరూ పిస్తోంది*

*పిల్లలను గుడ్డిగా ప్రేమించే తల్లిదండ్రులకు ఈయన జీవితం ఓ గుణపాఠం.*

తల్లిదండ్రులు, అక్కా చెల్లెళ్లు, భార్యాభర్తలు, కొడుకులు, కూతుళ్ల డబ్బుకి స్తున్న ప్రాధాన్యత ప్రేమానురాగాలకు ఇవ్వక పోవడంతో వారి మధ్య దూరం పెరిగి మానవ సంబంధాలు తెగిపోయి అనేక సమస్యలు ఎదుర వడంతో సమస్య ను పెద్దల ముందు పెట్టలేక పెట్టిన కుటుంబ పరువు పోతుందనే బాధతో ఎంతో మంది తల్లిదం డ్రులు వారి జీవి తాలను చాలిస్తున్నారు.

అసలు డబ్బు పిచ్చి ఏ స్థాయి లో ఉందంటే.. కన్నవారినే రోడ్డున పడేసే దుస్థితి వచ్చింది.ఇలాంటి ఘటనే ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వస్త్ర పరిశ్రమలో ఒకప్పుడు రారాజుగా వెలిగిన రేమాండ్స్ వ్యవస్థాపకుడు విజయ్ పథ్ సింఘానియా ఇప్పుడు వీధినపడ్డారు. కొడుకు బయటకు గెంటేయడంతో బిచ్చగాడిలా మారారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న వారు ధైర్యం చేసి కోర్టు మెట్లెక్కుతున్న సంఘటనలు అనేకం దేశంలో జరుగుతున్నాయి. కోవిడ్ సందర్భంగా ఇలాంటి కొడుకులకు, బిడ్డలకు చాలా ఈజీగా డబ్బులకర్చులేకుండా, సేవచేసి అవసరం లేకుండా తల్లిదండ్రులు కాటిలో కాలిపోయారు కాకపోతే కల్చడానికి మాత్రం కొంతమంది ఖర్చులు చెల్లిచి ,మరికొంత ఐతే అటుగా వెళితే డబ్బులు ఖర్చు బొక్కా అని కన్నా వారి మొఖాలను చూడని ప్రభుద్దులెంతోమంది ఈ దేశంలో ఉన్నారు . రేమాండ్ వస్త్ర సామ్రాజ్యాన్ని స్థాపించి. కొన్ని దశాబ్దాలకు పైగా దుస్తుల రంగంలో ఆ బ్రాండ్‌ను తిరుగులేకుండా నిలిపిన పారిశ్రామిక దిగ్గజం విజయ్‌పథ్ సింఘానియా(81). లక్షల కోట్ల ఆస్తులు సంపాదించిన ఈయన.. ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు.

తినడానికి తిండి లేక, ఉండటానికి ఇల్లు లేక రోడ్డున పడ్డారు. కోట్ల రూపాయల వ్యాపారంతో తులతూగిన విజయ్ పథ్ సింఘానియాకు ఈ కష్టాన్ని తెచ్చిపెట్టింది మరెవరో కాదు ఆయన పుత్రరత్నమే.

వ్యాపారాన్నంతా కైవసం చేసుకుని తండ్రిని వీధిన పడేశాడు కొడుకు. తండ్రి కనీస అవసరాలను తీర్చేందుకు కూడా డబ్బు ఇవ్వకుండా నానా ఇబ్బం దులు పెడు తున్నారట. కొన్ని వేల కోట్ల రేమండ్ సంస్థను, 36 అంతస్థుల భవనాన్ని విజ య్‌పథ్ సింఘాని యా తన కొడుకుకు రాసి ఇచ్చారు. ఆస్తి మొత్తం రా యించుకున్న తర్వాత.. తండ్రిని ఇంట్లో నుంచి గెంటేశాడు. చేతిలో చిల్లిగవ్వ లేక అద్దె ఇంట్లో విజయ్ సింఘానియా నానా అవస్థలు పడుతున్నారు. విధిలేని పక్షంలో కోర్టును ఆశ్రయించారు. 8పదుల వయసులో ఆయన పడుతున్న ఈ కష్టాన్ని చూసి ఇరుగుపొరుగు వారు ఆవేదన చెందుతున్నారు

తనకు రావాల్సిన ఆస్తి, డబ్బును ఇప్పించాలని రేమండ్ దిగ్గజం విజయ్ పథ్ సింఘానియా కోర్టును ఆశ్ర యించారు.ఈ వయసులో హాయిగా పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లతో ఆడుకోవాలి. ఆనందంగా జీవించాలి. అలాంటిది. విజయ్ సింఘా నియా.. కుమారుడు గౌతమ్ సింఘానియాతో ఆస్తి కోసం పోరాడాల్సి రావడం బాధాకరం.ఆస్థిని ఒక్కగానొక్క కొడుక్కు రాసిచ్చిన సింఘానియా.. ఇప్పుడు వృద్ధాప్యంలో తనను ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వేల కోట్ల ఆస్తిని తీసుకున్న కొడుకు గౌతమ్.. ఇప్పుడు వృద్ధుడైన తండ్రికి కనీసం కారు, డ్రైవర్ లేకుండా చేసేశారని న్యాయస్థానానికి విన్నవించారు విజయ్ సంఘానియా తరపు న్యాయవాదితనకున్న విలువైన షేర్లు, ఇతర ఆస్తులన్నింటిని కొడుకు గౌతంకు ఇచ్చినా.. ఎందుకు పట్టించుకోవడం లేదనే చర్చ సాగుతోంది.రేమాండ్ కంపెనీ పేరుతో 36 అంతస్థుల భవంతి ముంబైలో ఉంది. కానీ విజయ్ పథ్ అద్దె ఇంటిలో ఉంటున్నారు. విజయ్‌పథ్ సింఘానియాకు నెలకు రూ.7లక్షల చొప్పున కంపెనీ నుంచి రావాల్సి ఉందని ఆయన న్యాయవాదులు చెప్పారు. అంతేకాదు, కంపెనీ ఖర్చులతో ఆయనకు ప్రత్యామ్నాయ నివాస వసతి కల్పించాల్సి ఉందన్నారు. దీనిపై సమా ధానాన్ని దాఖలు చేయాల్సిందిగా రేమాండ్స్ సంస్థను కోర్టు కోరింది. దీనిపై తదుపరి విచారణ వాయిదాలతో కొనసాగు తోందికొడుకు కోసం సంపాదించి పెట్టిన రేమాండ్ అధిపతి.. డబ్బు కోసం కోర్టులకు వెళ్లడం ఆశ్చర్యమే. ఎంత కొడు కులు, కూతుళ్ల మీద ప్రేమ ఉన్నా.. ప్రాణం విడిచే వరకు కొంత మొత్తం అయినా ఉంచుకోవాలనేది రేమాండ్ అధిపతి జీవితాన్ని చూస్తే అర్థమవుతోంది.



**మానవ సంబంధాల్లో ఆర్థికపరమైన అంశాలకే మనుషులు ప్రాధాన్యం ఇస్తున్నారు. మనీ మాయలో పడి తోటివారినే కాదు కుటుంబసభ్యులను కూడా మర్చిపోతున్నారు. కన్నా తండ్రి ఇప్పుడు బ్రతికి సాదించేదేమిటని రామ కృష్ణా అని ఇంట్లో ఉండాలని జులుం చేస్తున్నా కుమారులు వారు కూడా ఒకరోజు ఇలాంటి పరిస్థితుల్లో ఉండాల్సిన అవసరం ఉంటాదని మర్చిపోయి బ్రతుకుతున్నారు. మనిషిలో పెరుగుతున్న స్వార్థం, డబ్బుమీద పెరుగుతున్న మోజు కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి. నిత్యం వ్యాపారులతో పోటీపడి డబ్బు కోసం నానా ప్రయాస పడుతున్న పుత్రా రత్నాలు కన్నా వాళ్ళు ను అనాధాశ్రమమం లో చేర్చి చేతులు దులుపుకొన్నా సంఘటనలు కోకొల్లలు.**

# పుస్తక పృశ్ని...

*కాలం మారినా వ్యవస్థ మారినా భాషల పునరుజ్జీవనము కోరుకునే వారికి ఆసన్న హస్తమై వినూత్నమై విశేషంగా అలరించే , కష్ట సుఖాల్లో ఆదరించే సమాచార వితరణలో జనబాహుళ్యానికి రెండిందాల మేలు చేయగలది సంపుటము.అన్ని స్థాయిల వారికి అందుబాటులో ఉండి అందరి మాతృభాషను వెలుగులీనేలా చేయడంలో అమ్మ భాషలను అంతెత్తున నిలపడంలో , ప్రజ్ఞనిచ్చే కంటి వెలుగై భాసించే ప్రాభవదీప్తులందించే పారిజాత పుష్పమాల పొత్తము. ప్రతి మానవుని విజయపథంలో వెన్నంటి ఉండే రే వెన్నెల గుత్తము.పుక్కిట పురాణాలకు పుట్టినిల్లు.మానవ మేధస్సులకు పుంభావము. మనిషి హస్త భూషణ మై విలసిల్లు పొత్తమునకు ఈ కవిత అంకితం.....*

**అనూరాధ మేరుగు**
ఉపాధ్యాయురాలు
జెడ్.పి.హెచ్.ఎస్.
వంచనగిరి మండలం : గీసుగొండ
8247379020



అలసిసొలసిన వేళ

ఆదమరచిన వేళ

ఒంటరిగానున్న వేళ

ఒడిదుడుకుల మధ్య
కూడా

తొలిపొద్దు
తెలతెలవారుతున్న
సమయాన

సాయంసంధ్య గోధూళి
కమ్ముకున్న తరుణాన

తమస్సు చీల్చుకుని ఎగిరే

మిణుగురై

తేజరిల్లు భావంతో జలజల
పారు సెలయేరై

ప్రాణ సమాన విలువలన్ని
సంపదగాయొనర్చి

ప్రాణం కన్నా మిన్నగా
చూపరులను మరల్చి

ధన వజ్ర వైఢూర్య
సంపదలకన్నమిన్నయై

మానవత్వ విలువలను
మైత్రిగ మనకందించి

కళల దినుసు గంధాల
నింపుకున్న మేధస్వి

హితమై ఆదరువై ఆత్మీయ
ఆలింగనమై మేల్కొలిపే
మెరికయై...

ప్రకృతి ప్రతి సరాల ప్రతీక
పుస్తక పుష్పము

ప్రపంచ ప్రబల పృథువు
ప్రతీతి పొత్తము.

నిశ్శబ్దపు నిషీధిని
పటాపంచలు చేసి
కథలు చెప్పి ఊరడించి
పప్పుదప్పళ అప్పడ
వడియాల బహు పసందు
భోజనమై

ఆశల వలయాల వర్తమాన

శిఖరమేర్పే

ఆదర్శ భావాలకు
అద్దంపట్టే సంకలనమై

కాలాలు వ్యవస్థలు గిరు

గిర్రున తిరిగినా

కాల చక్ర భ్రమణంలో
శతాబ్దాలు గడిచినా

పుస్తక పఠన ప్రాబల్యం

కోటిదివిటీల ప్రభవమై

షడ్రసోపేతమైన
వేయివిందు భోజనాల
పెట్టు.

అన్ని వేళలా మనసు
నింపి ప్రేమ పంచి మమత
పెంచి అక్కున చేర్చుకునే
ఆయువుపట్టు.

తెల్లారగట్ల పక్షుల గుంపుల
కబుర్లు పెట్టి

నిశిరాతిరి నక్షత్రపు
మిణుకుమిణుకు
మసలునట్టి

వెతలలో వెన్నెల వేణువూది

ముచ్చిలించు సమయాన
మది వెన్నెల దోబూచులాడి

ఆత్మీయ బంధువై
ఆప్యాయత పంచి నేస్తమై

ఉషః సంధ్యవేళలో తుషార
బిందుభావమై

ప్రియ నయనాల
వెలుగులు విరజిమ్మే స్వర్ణ
చెలికత్తై

సాధకులకు తొలకరి
చినుకుల తుళ్ళింతల తోడై

అభ్యాసకులకు సయ్యాటల
పాటల పల్లవులు నేర్పే

జ్ఞాన పిల్ల కాలువల
ఉరుకుల తాళగతులు

చూపి

శ్రమ జీవన వేదం లో
వెల్లువెత్తిన ప్రవాహమై

స్ఫూర్తిదాయక ప్రస్థానపు
వైజ్ఞానపు గంధమై

అద్భుతాలు సృష్టించే
అనంతానంత
అంబుధియై

నాణ్యమైన అక్ష రాల
నగిషీలచెక్కబడి

ముత్యమంటి వాక్యాల
ముస్తాబులు చేసుకుని
అంతరంగ అన్వేషణ

భావి సత్కార పరంపర

పొద్దునక రాత్రనక నా
అలసట తీర్చుతూ

బోర్లా గుండెల పై
పడుకొని

తాను సేద తీరేను.



Downloaded 2026-09-09 12:49 IST



# భవిష్యత్ లో వచ్చే వ్యాధులకు మెడిసిన్ ఉండదు!

## నేషనల్ టీం కోఆర్డినేటర్ చిలకబత్తిని జాన్సన్

**మిర్యాలగూడ, నవ తరంగాలు:**

కెమికల్ ఫుడ్ తీసుకుంటే రోగనిరోధక శక్తి తగ్గి లేనిపోని వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటదని మై లైఫ్స్టైల్ మార్కెటింగ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ నేషనల్ టీం కో ఆర్డినేటర్ చిలకబత్తిని జాన్సన్ అన్నారు.బుధవారం పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో మై లైఫ్స్టైల్ మార్కెటింగ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటేడ్ డిస్ట్రిబ్యూటర్స్ అవగాహన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.కరోనా లాంటి మహమ్మారి ప్రభలుతున్నా డైరెక్ట్ సెల్లింగ్ వ్యవస్థ తట్టుకుని యాక్టివ్ గా నిలబడిందని చెప్పారు.మనం తినే ఆహారాన్ని సరిగ్గా ఎంచుకుంటే అందులో యాంటీ ఆక్సిడెంట్స్,విటమిన్స్,మినరల్స్ వంటి ఆరోగ్యాన్ని కలుగచేసే కాంపౌండ్స్ ఉంటాయని వివరించారు.కానీ,ప్రస్తుతం ఉన్న బిజీ జీవితాల్లో,ఇలాంటి ఫుడ్ కి ఆదరణ తగ్గి బాగా ప్రాసెస్ చేసిన,ఇన్ఫ్లమేషన్ ని పెంచే ఫుడ్స్ ఎక్కువ తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందువల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని అయితే,గుడ్ న్యూస్ ఏమిటంటే ఈ పూర్ డైట్ వల్ల వచ్చిన ప్రాబ్లమ్స్ లో చాలా వాటిని మనం హెల్దీ డైట్ తీసుకోవడం ద్వారా పోగొట్టుకోవచ్చని తెలిపారు.ఆరోగ్యానికి సంబంధించి ఒక్క విషయం మాత్రం ఎప్పుడూ గుర్తు పెట్టుకోండని,అనారోగ్యం రాకుండా చూసుకోవడం చాలా ముఖ్యం అని వివరించారు.అందుకే,ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అంటూ ఉంటారని అన్నారు.డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీ ఇండియాలో వేగంగా వృద్ధి చెందుతుందని అన్నారు.మై లైఫ్స్టైల్ లో లభ్యమయ్యే అన్నీ రకాల ప్రొడక్ట్స్ ప్రభుత్వ నిబంధనలు,ప్రమాణాల ప్రకారం తయారౌతున్నాయని తెలిపారు. మై లైఫ్స్టైల్ లో జాయిన్ అయిన ప్రతి డిస్ట్రిబ్యూటర్ మంచి ఆదాయంతో పాటు ఆరోగ్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు.మై లైఫ్స్టైల్ మార్కెటింగ్ గ్లోబల్ ప్రైవేటు లిమిటెడ్ లో కంపెనీ మంచి ప్రొఫైల్,బిజినెస్ ప్లాన్,నాణ్యమైన ప్రొడక్ట్స్,సొంత తయారీ యూనిట్, సైంటిస్ట్ బృందం తదితర అంశాలన్నీ ఉన్నతంగా ఉన్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టీం లీడర్స్ వెంకటేశ్వర్లు,శుభానీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలచేయకుంటే

# ఉద్యమాలు నిర్మిస్తాం

**నవ తరంగాలు,**

**చౌటుప్పల్:** ఉద్యోగ నోటిఫికేషన్ లు వెంటనే ప్రకటించాలంటూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంనిర్వహించారు. ఉద్యోగ నోటిఫికేషన్లకు క్యాలెండర్ ను ప్రకటించి ఖాళీగా ఉన్న 1,91,126 ఉద్యోగాలను భర్తీ చేయాలంటూ బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా మధు కృష్ణ మాట్లాడుతూ.... .తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయ కుండా తాత్సారం చేయ డంతో నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకుం టున్నారని ఆరోపిం చారు.ఆత్మ బలిదానాలు చేసుకున్న 27 మంది నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హంగు ఆర్భాటాలతో ప్రజలపై హామీల వర్షం కురిపిస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నదని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించకపోతే విద్యార్థి,యువజన ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు దేప రాజు,సామిడి నాగరాజు రెడ్డి,విగ్నేష్,నవీన్,మదర్,విక్రమ్,గణేష్ ,శ్రీనివాస్ రెడ్డి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నూతన ప్రిన్సిపల్ గా భీమార్జున్ రెడ్డి

నవ తరంగాలు, హుజూర్‌నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు, పట్టణ పెద్దల సహకారంతో అహర్నిశలు కృషి చేస్తానని నూతన ప్రిన్సిపల్ ఎం.భీమార్జున్ రెడ్డి అన్నారు.బుధవారం ప్రిన్సిపల్ గా ఆయన అదనపు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇంతకు ముందు ఈ కళాశాల ప్రిన్సిపల్ గా పని చేసిన శ్రీనివాసులు బదిలీపై కొండనాగుల ప్రభుత్వ కాలేజీకి వెళ్ళారు.దీంతో నూతన ప్రిన్సిపాల్ గా బీమార్జున్ రెడ్డిని నియమిస్తూ కమీషనర్,కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.కాలేజీలోని విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడానికి సహచరులతో కలిసి కృషి చేస్తామని అన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన భీమార్జున్ కు పలువురు అధ్యాపకులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలను సులభంగా అరికట్టవచ్చు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీపీ

నవ తరంగాలు, ఆత్మకూరు (ఎం): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలో సీసీ కెమెరాల అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరాలను చాలా సులభంగా అరికట్టవచ్చని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.సీసీ కెమెరాలు ఉన్న చోట దొంగతనాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని,ప్రతి గ్రామంలో కూడా ఈ కెమెరాలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి.ఈ నెల 10న వినాయక నవరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో అన్నీ గ్రామాలలో ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఏసీపీ ఉదయ్ రెడ్డి కోరారు.ఆన్లైన్ మోసాలకు సైబర్ క్రైం టోల్ ఫ్రీ నంబర్ 155260 నంబర్ కు కాల్ చేయాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద గుంపులు,గుంపులుగా ఉండకుండా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు మరియు పెద్దలు సీసీ కెమెరాల దాతలు ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధు,ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం,జడ్పీటీసీ నరేందర్ గుప్తా,తహాశీల్దార్ జ్యోతి,ఎంపీటీసీ యాస కవిత , మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పలయ్య ,లక్ష్మారెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఆలయంలోకి వాటర్ రాకుండా చూడండి

**నవ తరంగాలు,నేరేడుచర్ల :** సూర్యపేట జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన మఠంపల్లి మండలం మట్టపల్లిలో గల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలోనికి పులిచింతల ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ఆలయంలోకి నీరు రాకుండా రక్షణ గోడ ఏర్పాటు చేశారని,గత రెండు సంవత్సరాలుగా ఆ రక్షణ గోడ లీకై ఆ నీరంతా ఆలయంలోకి నీరు ప్రవేశిస్తుందని దానికి పూర్తి స్థాయిలో నీరు రాకుండా మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్ట పల్లిరావు,విజయ్ కుమార్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ ను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజినీర్ నారాయణరెడ్డిని కలిసి వివరించినట్లు బుధవారం విలేఖరులకు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిర్మించిన రక్షణ వలన గత రెండు సంవత్సరాల నుంచి వాటర్ అధికంగా నిల్వ ఉంచినప్పుడు ఆ గోడ లీకేజై ఆలయంలోనికి ప్రవేశిస్తున్నాయని విషయమై గతంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించామని హైకోర్టు కూడా ఆలయం లోకి నీరు రాకుండా చూడవలసిన బాధ్యత పులిచింతల ప్రాజెక్టు అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉందని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ప్రస్తుతం నీటి మట్టం వలన ఆలయంలోకి నీరు రావడం లేదని తక్కువ మోతాదులో నీటి నిల్వ ఉంచాలని వారు కోరినట్లు తెలిపారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**నవ తరంగాలు, చండూరు:** గణేష్ నవరాత్రి ఉత్సవాలపై వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉత్సవ సమితి సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం చండూరు తహశీల్దార్ మహేందర్ రెడ్డి తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్నీ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకునేలా చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు, కౌన్సిలర్ వెంకన్న, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Nava Tharangalu - Nalgonda edition - 2026-09-09 - Old
Downloaded 2026-09-09 12:49 IST





# పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

## కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత, ఎస్ఎఫ్ఐ విద్యార్థుల అరెస్టు

**నవ తరంగాలు, నల్లగొండ:** విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వడానికి సీఎంకు చేతులు రావడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నల్లగొండ జిల్లాకలక్టరేట్ ముట్టడి చేశారు.విద్యార్థి సంఘం నాయకులు కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం వారిని సొంతపూచికత్తు మీద విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లేదని ధ్వజమెత్తారు. పెండింగ్ స్కాలర్ షిప్ లు రూ.వేల కోట్లలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టరేట్ ముట్టడి చేసే క్రమంలో వన్ టౌన్ ఎస్ఐ నరేష్ అధ్వర్యంలో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తత వాతావరణం ఏర్పడకుండా పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.



# పేదల ఇళ్ల జోలికి వస్తే కబడ్డార్

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

**మహబూబాబాద్:** అధికార పార్టీ అండదండలతో భూ మాఫియా పేదల ఇళ్లను కూల్చి వేస్తున్నారని పేదల జోలికొస్తే ఖబడ్దార్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ హెచ్చరించారు మహబూబాబాద్ పట్టణంలో ఇటీవల పేదల గృహాలను కూల్చివేసిన కాలనీలను సిపిఎం బృందం ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు 1954 ముందు అప్పటి ప్రభుత్వం పేదల సాగు కోసం ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాల భూములలోవారి అవసరాల నిమిత్తం గృహాలు వేసుకొని నివసిస్తున్నారనశ్రీనివాస్ అన్నారు గత 30 ఏళ్ల క్రితం మూల వెంకన్న అనే రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం ఉండదని అన్నారు అతని కుటుంబ అవసరాల నిమిత్తం ప్లాట్లు చేసి ప్రజలకు విక్రయించారని తెలిపారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవోలు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకుని గృహాలు కట్టుకున్నారని తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వం నిబంధన ప్రకారం వారికి 58 59 జీవోల ప్రకారం రెగ్యులరైజ్ చేయాల్సి ఉందని అన్నారు పేదల ప్రభుత్వానికి 58 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకొన డబ్బులు కూడా చెల్లించారని తెలిపారు .

## ఆకేరు వాగుని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ఆకేరు వాగును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మండల కేంద్రంలోని ప్రజలతో పాటు ఆయా గ్రామాల ప్రజలుకోరుతున్నారు. ఆకేరు వాగు వద్దగంగమ్మ, పెద్దమ్మ దేవాలయలు ఉండడంతో ప్రతి ఆదివారం, బుధవారం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. సుదూరా ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి మొక్కులు, కానుకలు సమర్పించుకుంటారు. ప్రతి సంవత్సరం ఆకేరు ఉప్పొంగినప్పుడు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అధిక ప్రజలు ఆహ్లాదకర వాతావరణంలో సేద తీసుకుంటారు. తమ ఫోన్లో ఫోటోలు, వీడియోలు దిగుతూ ఆనందిస్తారు. స్థానికంగా ఉన్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యాటకంగా కేంద్రంగా చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నవ తరంగాలు, చౌటుప్పల్:** విద్యుత్ ప్రమాదానికి గురై ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భూతం శిరీష కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టీఆర్ఎస్ యువజన నాయకులు ఉప్పు కృష్ణ అందజేశారు.చౌటుప్పల్ మండల పరిధిలోని అల్లాపురం గ్రామానికి చెందిన భూతం శిరీష ఇటీవలే విద్యుదాఘాతానికి గురై హైదరాబాద్లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. అయితే మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సిఫారసుతో మంజూరైన లక్షా 25 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను బుధవారం ఆమె తండ్రి చిన్న రంగయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎంతో రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గడగొట్టి మధు యాదవ్,బోయిని వెంకటేష్, భూతం లింగస్వామి,పానుగోతు రఘు,రుద్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులు అక్షర భారత్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోగలరు



**నవ తరంగాలు, తుంగతుర్తి:** నాగారం మండలం ఈటూరు గ్రామంలో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకుని బుధవారం సర్పంచ్ పేరాల సరిత యాదగిరి అక్షర భారత్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యులు అక్షర భారత్ సెంటర్ ను సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా మారాలని సూచించారు.అనంతరం పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంపల్లి సోమన్న, అక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ తడకమళ్ళ సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి సన్మానం

గూడూరు : మండలంలోని సీతానగరం గ్రామ పంచాయతీ భూక్యదసురుతండా లో ఐ టి డి ఎ పారశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా చుంచ లక్ష్మయ్యను ఘనంగా సన్మానించారు ప్రధానోపాధ్యాయులు హరి నాయక్ బాల్య నాయక్ ఎస్ సి ఆర్ పి లో గంగయ్య వాలు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

వినాయక మండపాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్కడ కూడా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆ బాధ్యత సర్పంచ్ లు తీసుకోవాలని గూడూరు సిఐ సిహెచ్ రాజి రెడ్డి అన్నారు బుధవారం గూడూరు పోలీస్ స్టేషన్ లో సర్పంచులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో వినాయక మండప పెట్టాలంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండపాల వద్ద ఎలాంటి సంఘటనలు జరిగినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతం కావాలంటే అందరూ పరస్పర సహకారం చేసుకోవాలని పోలీసుల సహకారం అందించాలని తెలిపారు ఎవరైనా పోలీసు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు

Nava Tharangalu - Nalgonda edition - 2026-09-09 - Old
Downloaded 2026-09-09 12:49 IST



అప్ బుట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**నవ తరంగాలు మహబూబాబాద్ :**

సీజనల్ వ్యాధులు అపరిశుభ్రత ప్రబల కుండా మానుకోట పట్టణ ప్రజలు పొడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సి పాలిటీ వాహనంలో వేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సూచించారు మహబూ బాబాద్ ము న్సిపల్ పరిధిలోని 20వ వార్డు పత్తిపాక లో బుధవారం తడి, పొడి చెత్త బుట్టల నువ్వు ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ పరిశుభ్రత బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పరిస రాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు, పట్టణంలో వార్డుల వారిగా బుట్టలు పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా, రామ్మోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ ఎండి ఫరిద్ , మున్సి పల్ కమిషనర్ ప్రసన్న రాణి , డీఈ ఉపేందర్ ,టీఆర్ఎస్ పట్టణ అధ్య క్షులు గద్దె రవి , టీఆర్ఎస్ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి జగన్ , 14వ వార్డు కౌన్సిలర్ పోతరాజు రాజు , గుండా రాజశేఖర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు గురులింగం , శ్రీ హ రి ఎం వ రా న్మెం ట ల్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా ఆర్పీ ఉమ, నాగేష్ , సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## మట్టి విగ్రహాలనే వాడాలి

**హైదరాబాద్ :**

**టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి**

**మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదమని 122 డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జి . నరసింహారెడ్డి అన్నారు .వివేకానంద నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రసాయన లచే తయారైన వినాయకుడిని పూజించడం ద్వారా నీటిలో ద్వారా నీటిలోని ప్రాణాలకు భూమి గాలి కాలుష్యానికి దారి తీస్తుంది అన్నారు . తెలంగాణ రాష్ట్రాన్ని కాలుష్యం బారినుండి రక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు . అదేవిధంగా వినాయక చవితి నవరాత్రులను కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.**



# ప్రభుత్వ పాఠశాలలో కరోనా కలకలం

**ములుగు :** హను మకొండ నుంచి రోజూ ఒకే వాహనంలో ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి పోతుంటారు. ఒకరికి వైరస్ లక్షణాలు కనిపించడంతో మంగ ళవారం ఉదయం పరీ క్షలు చేయించుకోగా పాజిటివ్ వచ్చింది. ఈ విషయాన్ని సర్పంచ్ చందా కుమా రస్వామి డీఎంహె చ్వోఅల్లెం అప్పయ్య దృష్టికి తీసుకెళ్లగా పాఠశాలలో శిబిరం ఏర్పాటు చేసి ఉ పా ధ్యా యు లు , విద్యార్థులందరికీ పరీక్షలు చేశారు. ముగ్గురు ఉపాధ్యాయులు, ఆరుగురు విద్యార్థులు వైరస్ బారిన పడ్డారు. మొదట వైరస్ బారిన పడిన ఉపాధ్యా యుడితో కలిసి పాఠశాలకు వచ్చే మరో ఇద్దరు ఉపాధ్యాయులకు వైరస్ నిర్ధారణ అయింది. అదేవి ధంగా 6,7,10 తర గతు లకు చెందిన ఇద్దరు చొప్పున విద్యార్థులకు పాజిటివ్ వచ్చింది. 220 మంది విద్యార్థులు హాజరుకాగా ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. అయితే మిగతా వారికి వైరస్ సోకిందేమోననే ఆందోళన నెలకొంది. ఎవరికైనా లక్ష ణాలు కనిపిస్తే తక్షణమే పరీక్షలు చేయించుకో వాలని సర్పంచ్ కోరారు. పాఠశాల మొత్తాన్ని శానిటైజ్ చేయించిన పంచాయతీ అధికారులు స్టాఫ్ రూంను తాత్కాలికంగా మూసివేశారు.

# సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని వ్యాపారి ఆత్మహత్య

**నర్సంపేట టౌన్,** మంగళవారం ఇంట్లో నుంచి వెళ్లిన చంద్రప్రకాష్ సాయంత్రం వరకు ఇంటికి రాకపో వడంతో భార్య శిరీష ఎంటర్‌ప్రైజెస్ వద్దకు వచ్చి చూడగా షట్టర్ కిందకు వేసి ఉండడంతో అనుమానం వచ్చి షట్టర్‌ను తెరవగా షాపులోని సీలింగ్ ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని కనిపిం చడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందిం చారు. ఎస్సై కథనం ప్రకారం. పట్ట ణంలోని రాంరాజ్ థియేటర్ ఎదురుగా నివసించే కొత్త చంద్రప్రకాశ్ పోస్టాఫీస్ సమీ పంలోని సొంత షట్టర్ రూంలో శంకర్ ఎంటర్ ప్రైజెస్ నిర్వహిస్తు న్నాడు. సోప్స్, బ్రష్ వస్తువులకు సంబంధించిన డీలర్‌గా కొనసాగుతున్నాడు.

## కలెక్టర్ ను కలిసిన ఎంపీటీసీల సంఘం



**నవ తరంగాలు, నెల్లికుదురు**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహబూ బాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక్ నోమర్యాదపూర్వకంగా కలిసి నట్లు ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇపెరుమాండ్ల గుట్ట య్య తెలిపారు మంగళవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యా లయంలో భూక్య ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు ఈ సం దర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎంపీటీసీల సమస్యలు పరిష్కారం కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లి పై ఉన్నతా ధికారులతో సమా వేశం పరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు ఈ కార్య క్రమంలో ,మహబూబాబాద్ జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దొనక ఉప్పలయ్య చెర్లపాలెం ఎం పిటిసి దర్మారపు కిరణ్ పాల్గొన్నారు



## దళిత బంధు రాష్ట్రంలో అమలు చేయాలి

దళిత బందును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో మంగళవారం దళిత సాధికారత దళిత బందుపై అవగాహన సదస్సు హేచ్. అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో కుర్ర మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన హమి లను అమలు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభు త్వం అమలు చేయకుంటే అందరూ సిద్ధంగా ఉండండి ప్రభుత్వంపై పో రా డు తా మ ని అన్నారు దళితులంతా ఐకమత్యంగా ఉండి ప్రభుత్వం ప్రకటించిన తర్వాత బందును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునే విధంగా ముందుండి పోరాడిన పోరాడిన సమయం దగ్గర పడిందని పిలుపునిచ్చారు ఈ సదస్సులో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇసం పెల్లి సైదులు.శ్రీనివాస్. యా క న్న . నా గ రా జు . వెంకన్న.నర్సయ్య అజయ్. వెంకటేష్.శివ.తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఓ లను పట్టించుకోని ప్రభుత్వం

**వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్**

**నవ తరంగాలు, నెల్లికుదురు**

వీఆర్వో వ్యవస్థను పట్టించుకో కపోవడం దారుణమని వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ ప్రభుత్వంపై మండిపడ్డారు మంగళవారం తాసిల్దార్ సయ్యద్ రఫీ దుకు వీఆర్వో వ్యవస్థను పట్టించు కోవాలని రాష్ట్ర కమిటీ పిలుపులో లో భాగంగా మంగళవారం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వి ఆర్ ఓ లు రైతులను ఇబ్బంది పెట్టకుండా వారి భూము లను కాపాడుకోవడం కోసం వీఆర్వో ని కలిస్తే వారి భూ ములను వారికి ఎవరికి ఇబ్బంది లేకుండా విధులు నిర్వహించాలని ఏకతా టిపైకి వచ్చి ప్రభుత్వం పలు రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే అందులో భాగస్వా ములు కష్టపడితే ఫలితం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మమ్ములను అవినీతి పేరుతో ముద్రవేసి వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది ఆవేదన వ్యక్తం చేశారు

Nava Tharangalu - Nalgonda edition - 2026-09-09 - Old
Downloaded 2026-09-09 12:49 IST

నిజం కోసం నిరంతర యుద్ధం
నవ తరంగాలు
WWW.NAVATARANGALU.COM
దిన పత్రిక



గురువారం 9-9-2021

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో పదోన్నతులు పూర్తి చేయాలి

ఇటీవల పదోన్నతులు పొందిన డిపిఓలు, ఎంపీడీఓలకు ఖాళీలను బట్టి వెంటనే పోస్టింగులివ్వాలి : మంత్రి ఎర్రబెల్లి



# రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**హైదరాబాద్ :** ఇటీవలి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ శాఖ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయం లో సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలోని పదోన్నతులు, పోస్టింగులు, ఇటీవలపదోన్నతులుపొందిన డిపిఓలు, ఎంపిడీఓలకు పోస్టింగులు, కారోబార్ లు, పంపు మెకానిక్ ల సమస్యలు వంటి పలు అంశాలపై మంత్రి సమీక్ష జరిపారు. ఇటీవల కు రిసిన భారీ వర్షాల కారణంగానే దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. పంచా యతీరాజ్ శాఖలో ఇప్పటికే చేపట్టిన పదోన్నతులు పొందిన 57మంది డిపిఓలు, ఎంపిడిఓలకు ఖాళీలను బట్టి పోస్టింగులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలోని ఇంజనీర్లకు పదోన్నతులు కల్పిం చాలని, ఇందుకు సంబం ధించిన నివేదికలు సిద్ధం చేయాలని మంత్రి చెప్పారు. మిగిలి ఉన్న అతి కొద్ది వైకుంఠ ధామాలు, డింపింగ్ యార్డులను సాధ్యమైనంత తొందరలో పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి తో పాటు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల అరెస్ట్

**నవ తరంగాలు, మహబూబాద్**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని SFI జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మధు, డిమాండ్ చేశారు బుధవారం మహబూబాబాద్లో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు..ఈ సందర్భంగా SFI ఆద్వర్యంలో 500 మంది విద్యార్థులతో కలెక్టరెట్ ముట్టడి నిర్వహించారు మూడు కోట్ల సెంటర్ లో విద్యార్థులు బారీ గెట్లను తొసుకోని ముందుకు వేళ్లారు SFI నాయకులను అరెస్టు చేసి,పోలిసు స్టేషన్ కు తరలించారు... విద్యా ర్థులు ఇవ్వడా నికి డబ్బులు లేవు కాని ,,హుజు రాబాద్ లో దళితు లకు 10 లక్షలు ఎలా వచ్చాయి అన్నారు.. ఖాళీగా ఉన్న టీచర్ పో స్టులను భర్తీ చేయాలని, రేషన లైజేషన్ పేరుతో పాఠశాల మూసివేత నుఆపాలని డిమాండ్ చేశారు.. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసం స్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేసారు... అలాగే మహ-బాద్ జిల్లా వెనుకబడిన జిల్లా ,గిరిజనులు ఎక్కువ ఉన్న జిల్లాతక్షణమే ఇక్కడ గిరిజన యూనివర్సిటీ ఎర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు. వీరబాబు, జ్యోతి బసు, జిల్లా సహాయ కార్యదర్శి. లవిశెట్టి ప్రసాద్, గుగులోత్ సూర్య ప్రకాష్, జిల్లా నాయకులు. అ శో క్ , సా గ ర్ , భ ర త్ , కళ్యాణ్,అజిత్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు...



## నేరస్తునికి జైలు శిక్ష

**కురవి : కురవి** దొంగతనం కేసులో నిందితునికిసంవత్సరం జైలు శిక్షJFCM కోర్టు,మహబూబాబాద్ తీర్పనిచ్చింది సీరోలు ఎస్సై సంతోష్ రావు బుధవారం తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకార2014 లో చింతపల్లి గ్రామంలో గందసిరి నారాయణమ్మ ఇంట్లో దొంగతానానికి పాల్పడిన కుతాటి ముత్తయ్య , (40)తిర్లపురం గ్రామానికి చెందిన నేరస్తునికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ JFCM కోర్టు, మహబూబాబాద్తీర్పనిచ్చింది. సరైన సమయంలో నేరస్థున్ని గుర్తించి, నేరస్తునికి శిక్ష పడేలా చేసిన,అప్పటి ఎస్ ఐ P. ప్రవీణ్ కుమార్, ప్రస్తుత ఎస్ ఐ , రమణ,ఎస్పీ శ్రీ నంద్యాల కోటిరెడ్డి లు అభినందించారు.



గురుకుల పాఠశాల ఉపధ్యాయులకు

## పీఆర్సి వర్తింప చేయాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ**

**తొర్రూరు :** గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు 30 శాతం పిఆర్సి వర్తింప చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ. మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని కేజీబీవీ, జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మురళీకృష్ణ మాట్లాడుతూ కేజీబీవీ, సిఆర్టిలను రెగ్యులర్ చేసి కనీ సవేతనం ఇవ్వాలని, రెసిడె న్షియల్ కేజీబీవీ సిబ్బందికి ఆరోగ్య కార్డులిచ్చి ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని ,వీరికి 010ద్వారా వేతనాలివ్వలని, 30శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి అమలు చేయాలని, ఎస్ ఎస్ ఏ సిబ్బంది సమస్యలు పరిష్క రించాలని వీరిపట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీఎస్ యు టిఎఫ్ తొర్రూరు మండలా ధ్యక్షులు కే. బిక్ష పతి, కేజీబీవీ, జ్యోతిబపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యా యులు, ఎంఐ ఎస్ కోఆర్డినేటర్లు, ఐ ఈ ఆర్ పి, సి ఆర్ టి లు పాల్గొన్నారు.

## సర్పంచ్ సస్పెన్షన్

**గూడూరు :** గూడూరు మండలం లోని రాముల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ సుగుణ నుసుగుణభర్త లక్ష్మణును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక వ్యవహారాలు చేస్తే ఎంతటివారైనా వేటు పడుతుందని తెలిపారు ఈ సమావేశంలో జడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నూకల సురేందర్ వాంకుడోత్ మాస వెంకన్న వెంకన్న సోము నాయక్ రాము తండమండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## బావిలో పడ్డ యువతి మృతి

**గూ డూ రు :** ప్రమాదవశాత్తు బావిలో పడి గూగులోత్అనిత18 యువతి మృతి చెందిన సంఘటన గుండె గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది మృతురాలు తల్లి సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వివరాలు వెల్లడించారు మంగళవారం రాత్రి సమయంలో సుగుణ అనిత తల్లి కూతుర్లు కలిసి సుగుణ తమ్ముడు ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బావి పక్కనుండే దారి ఉండటంతో ప్రమాదవశాత్తు యువతి బావిలో పడిపోయింది బుధవారం ఉదయం బావిలోని నీరు అంతా తోడి ఉత్సాహాన్ని బయటకు తీశారు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కొత్తగూడ: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎంఈఓ శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం మండలంలోని గోవిందా పురం ప్రాథమిక పాఠశా లను ఎంఈఓ శ్రీదేవి ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిద్దబోయిన సాంబయ్య గత నాలుగు రోజులుగా ఎలాంటి సమాచారం లేకుండా ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ గైర్హాజరు అవుతూ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ ను మెయింటైన్ చేయకుండా లక్ష్యంగా ఉన్న సదరు ప్రధానోపాధ్యాయునికి మెమో జారీ చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నట్లు తెలిపారు.

Edited, Printed, Pubblished and Owend Banoth Viyaykumar, H-N0.3-10-77, Road Number2 Reddy Colony, Warangal Urban-506001, Telangana State, Editor : Bandi Mogili Printed at Rainbow Offsent Printers, Hanmakonda, Chowrastha, Warangal Uraban-506001. NO. :TELTEL02002

Nava Tharangalu - Nalgonda edition - 2026-09-09 - Old
Downloaded 2026-09-09 12:49 IST